# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 24-12-2020

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2020-12-24 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2020-12-25 | 2020-12-26 | 2020-12-27 | 2020-12-28 | 2020-12-29 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.1 | 27.6 | 28.4 | 28.0 | 26.7 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 16.7 | 15.2 | 16.2 | 16.9 | 19.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 91 | 90 | 93 | 94 | 87 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 49 | 47 | 51 | 47 | 49 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 4.9 | 5.6 | 4.3 | 4.0 | 4.5 |
| గాలి దిశ (డిగ్రీ) | 73 | 68 | 68 | 68 | 60 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 1 | 2 | 2 | 0 | 2 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో పొడి వాతావరణం నెలకొని ఉండి గరిష్ఠ ఉష్ణోగ్రతలు 27-28 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 15-17 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగలో ఆకు ముడుత ఆశించవచ్చు. నివార ణగా క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./ లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • 15-20 రోజుల వేరుశనగ పంటలో రసం పీల్చు పురుగులు ఆశించి కాండం కుళ్ళు తెగులును వ్యాపింపజేసే అవకాశం వుంది. నివారణగా అంతర్వాహిక కీటక నాశినులైన మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి. • విత్తు చేపట్టి 30 రోజులయిన వేరుశనగ పంటలో ఒక ఎకరానికి 9 కిలోల యూరియా చొప్పున పై పాటుగా వేసుకోవాలి. • నవంబరులో వేరుశనగ పంట చేపట్టిన రైతులు ప్రస్తుతం పూత దశలో ఉన్న పంటలో అంతర కృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల జిప్సంను వెదజల్లుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గుతున్నందున వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా బీమ్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం వరిలో జింకు ధాతు లోపం కనిపించే అవకాశం వుంది. నివారణకు 2 గ్రా. జింకు సల్ఫేట్ మరియు 10 గ్రా. యూరియా/లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| కంది | ప్రస్తుతం కందిలో కాయ తొలుచు పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. (లేదా) క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ./లీ. (లేదా) అసిఫేట్ 1.5 గ్రా. లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| బ్లాక్ గ్రామ్ | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మినుము పంటలో పొగాకు లద్దె పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ @ 1.5 గ్రా./ లీ. నీటికి చొ.న. కలిపి పిచికారి చేసుకోవాలి (లేక) 100 గ్రా. థయోడికార్బ్ 5-10 కేజీల తవుడు + 1 కేజీ బెల్లం కలిపి విషపు ఎరలను తయారు చేసుకొని సాయంత్రం వేళల పొలంలో అక్కడక్కడా పెట్టుకోవాలి. |
| నువ్వులు | ప్రస్తుతం నువ్వులు వేసుకోవడానికి సిద్ధపడుతున్న రైతులు వై. ఎల్. ఎం.- 66, వై. ఎల్. ఎం.- 17 మరియు శ్వేత వంటి రకాలను ఎన్నుకొని థైరామ్ (లేక) కాప్టాన్ 3 గ్రా./ కిలో విత్తనానికి చొప్పున విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించి ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కోరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| ఫీల్డ్ బీన్ | ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయతొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం ఉంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./లీటరు నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మామిడి | • పచ్చి పూత దశలో వున్న మామిడి పంటలో ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./లీటరు (లేక) డైమీథోయేట్ 2 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |